

మెయిన్‌లో...

సమస్యలే ఎజెండాగా ప్రజలపక్షాన కొట్లాడుదాం


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 23 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


### కూలీలకు ఇబ్బందులు కలుగకుండా

# చర్యలు చేపట్టాలి



### అమ్మ ఆదర్శ పాఠశాలలో మరమ్మతుల పనులు ప్రారంభం

### డిఆర్‌డిఒ రవీందర్ రాథోడ్

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను సోమవారం రోజున డిఆర్డివో రవీందర్ రాథోడ్ పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ దినసారి కూలి పని ప్రదేశంలో ఇబ్బందుల గురించి వివరణ అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం సంభవిస్తున్న తరుణంలో కూలీలకు ఇబ్బందులు కలకుండా ముందస్తుగా కవర్ టెంట్లతో పాటు ఫస్ట్ ఎయిడ్ కిట్టు అందుబాటులో ఉంచాలని ఎండ తీవ్రతకు కూలీలు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న కొద్దీ కూలీలు ఉదయం 6 గంటల నుండి 11:00 గంటల వరకు పనులు చేపట్టాలని కూలీలకు సూచించారు.అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో మంజూరైనా పనులను ప్రారంభించి విద్యార్థులకు కావలసిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఐకేపి అద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని. రైతులకు ఎప్పటికప్పుడు సమాచారాలను అందించాలని సంబంధిత అధికారులకు ఇబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపిడిలు అమృత్ కుమార్,సత్యనారాయణ, డి పిఎం రవి,ఎంపీడివో లలిత, ఏపివో దయమని,ఏపిఎం దొమ్మటి పద్మ,ఈ సి హార్టికల్చర్ సూపర్వైజర్ మధుకర్,టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య,సిసి తిరుపతి,పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ కుమార్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దపల్లి ఎంపి స్థానానికి

# 14 నామినేషన్లు



మెయిన్‌లో...

# కాంగ్రెస్ ఎన్నికల వార్ రూమ్ ప్రారంభం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ డిసిసి కార్యాలయంలో లోక్‌సభ ఎన్నికల వార్ రూంను సోమవారం టిపిసిసి వార్ రూం ఇంచార్జి పవన్ మల్లాడి ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పలువురు నాయకులతో కలిసి ఎన్నికల వార్ రూం ప్రారంభించారు. ఈ వార్ రూం ద్వారా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఎన్నికల వ్యవహారాలు, ఫిర్యాదులు, సూచనలు, సలహాలు, అభిప్రాయాలు స్వీకరించడం జరుగుతోందన్నారు. ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ అధిష్టానం అందజేసిన సమాచారాన్ని క్షేత్రస్థాయి వరకు కార్యకర్తలకు చేరవేయడం, తద్వారా అంశాలపై వార్ రూంలో కార్యరణ కొనసాగుతోందన్నారు. బూత్‌స్థాయిలో కమిటీ సభ్యులు నిర్వహించాల్సిన ప్రచార సరళిపై వారికి రూం ద్వారా ప్రచార సామాగ్రి, ఏఐసిసి ద్వారా వచ్చిన రూ.3 లక్షల న్యాయ్ గ్యారంటీ కార్డులను అందజేయబడుతుందని టిపిసిసి వార్ రూం ఇంచార్జి పవన్ మల్లాడి తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్, మానకొండూర్, కరీంనగర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులతో వార్ రూమ్‌లో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

# కార్మికుడి కష్టాలు కార్మికుడికే తెలుస్తాయి



### బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణిలో 26 సంవత్సరాలు కార్మికులుగా పనిచేసిన తనకు కార్మికుల కష్టాలు తెలుసునని, కార్పొరేట్ సంస్థ యజమానికి కార్మికుల కష్టాలు ఎలా తెలుస్తాయని పెద్దపల్లి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఆర్‌కె 7, ఆర్‌కె 7 ఎ గనులను సందర్శించి కార్మికులను కలిశారు. గనులలో కార్మికులతో కలిసి బొగ్గు డబ్బులను దొబ్బుతూ కార్మికులతో మమేకమయ్యారు. అనంతరం డిపార్ట్మెంట్ల వారిగా కార్మికులను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ ఎంఎల్‌ఎ నడిపెల్లి దివాకర్ రావు, టిబిజికెఎస్ కేంద్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిర్యాల రాజారెడ్డితో కలిసి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గనుల పైన తిరుగుతుంటే కార్మికునిగా పనిచేసిన రోజులు గుర్తుకొస్తున్నాయని పేర్కొన్నారు. తనను ఎంపిగా గెలిపిస్తే పార్లమెంటులో కార్మికుల గొంతుని అవుతానని అన్నారు. పార్లమెంటులో బొగ్గు గని కార్మికుల ఐటీ రద్దుకు కృషి చేస్తానని, కార్మికుల సమస్యలను పరిష్కరించిన కెసిఆర్ పట్ల కార్మికుల్లో మంచి ఆదరణ ఉందన్నారు. సింగరేణిలో 20వేల ఉద్యోగాలను కల్పించిన ఘనత బిఆర్ఎస్, కెసిఆర్ దేనని అన్నారు. కారుణ్య ఉద్యోగాలు కొనసాగుతున్నన్ని రోజులు కెసిఆర్‌ను కార్మికులు మర్చిపోలేరన్నారు. సంస్థలో 50శాతం మంది యువ కార్మికులు కెసిఆర్ ప్రభుత్వం ద్వారానే చేస్తున్నారని, వారంతా కెసిఆర్‌కు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను కార్మిక వర్గం, వారి కుటుంబాలు, ప్రజలు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ కేంద్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, బండి రమేష్, పానుగంటి సత్తయ్య, తొంగల రమేష్, సంపత్, రాజా నాయక్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ పల్లకి సేవ



ప్రజాపక్షం/మల్లాపూర్ : హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రం లోని హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవ మూర్తులతో పల్లకి సేవ కార్యక్రమా న్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తిని పల్లకి సేవలో గ్రామం లోని ప్రధాన వీధుల గుండా మహిళల మంగళహారతులతో ఊరేగింపు చేపట్టగా భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు భూమారెడ్డి, మహిపాల్ రెడ్డి, నారాయణ, హనుమాన్ దీక్ష స్వాములు, ప్రజా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి స్మారకార్థం క్రికెట్ టోర్నీ ప్రారంభం



ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి స్మారకార్థం అతని స్నేహితులు క్రికెట్ టోర్నీని సోమవారం ప్రారంభించారు. ఆసక్తి గల జట్లు టోర్నీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, స్వామి గౌడ్ క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## అరవింద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



ప్రజాపక్షం / సారంగాపూర్ : భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌కు మద్దతుగా జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం లోని అర్పపెల్లి, లక్ష్మి దేవిపల్లి, ధర్మానాయక్ తండా, పెంబట్ల గ్రామాలలో సోమవారం స్థానిక మహిళలతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జీ డా. భోగ శ్రావణి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి, పథకాల గురించి వివరించి, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నిజామాబాద్ ఎంపి అభ్యర్థి ధర్మపురి అరవింద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, బొమ్మకంటి ప్రమోద్, బొక్కల రమేష్, వంగపెల్లి పవన్, బాధినేని జెమున శేఖర్, కంచర్ల నరేష్, ఏలేటి రాజేశ్వర్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



ప్రజాపక్షం/జైనూర్ : చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జైనూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అంజయ్యహెచ్చరించారు. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ యు మండలంలో అక్రమ గంజాయి పట్టుకుని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ మాట్లాడుతూ ఆదివారం ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై గంజాయిని తీసుకుని పాములవాడ నుండి సిర్పూర్(యు) వైపు వస్తున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు గంజాయితో పట్టుబడ్డారని తెలిపారు. పట్టుబడిన వారిలో ఆత్రం బాలర్షావ్, గురుసాంగ్ గణపతిరావు, తోడసం భీమారావులు ఉన్నారని, వీరి వద్ద నుండి 700 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గంజాయి అమ్మిన మడావి రాంశవ్‌తో పాటు గంజాయి రవాణా చేస్తున్న ఆత్రం బాలర్షావ్, గురుసాంగ్ గణపతిరావు, తోడసం భీమారావు అనే నలుగురు నింధితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు పేర్కొన్నారు. గంజాయి రవాణా చేస్తున్న నింధితులను చాకచక్యంగా పట్టుకున్న జైనూర్ సిఐ అంజయ్య, ఎస్ఐ సందీప్ కుమార్‌ను, సిర్పూర్ ఎస్ఐ మాధవ్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్‌పి సురేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజాసేవకు పట్టం కట్టండి

### ఎంఎల్‌సి దండే విఠల్



ప్రజాపక్షం/ పెంచికల్ పేట్ : ప్రజాసేవకు అంకితమై ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న అదిలాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కుకు ఓటు వేయాలని ఉమ్మడి అదిలాబాద్ ఎంఎల్‌సి దండే విట్టల్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎంఎల్‌సి ఆధ్వర్యంలో లోడుపల్లి గ్రామానికి చెందిన అలిశెట్టి రాజన్న, గంగన్న, నాగేష్, వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ అభ్యర్థులు ఏనాడు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోలేదన్నారు. అలాంటి వారికి ఓటు వేసి గెలిపిస్తే మరింత దోపిడీ చేస్తారన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బిఆర్ఎస్ కారు గుర్తు కు ఓటు వేసి ఆత్రం సక్కును అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ జెడ్‌పి చైర్మన్ లోలం శామ్ సుందర్



ప్రజాపక్షం/మధోల్ : ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరిస్తోందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, తాలుకా బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు లోలం శ్యామ్ సుందర్ ఎద్దేవచేశారు. సోమవారం నియోజకర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా రైతు రుణమాఫీ, పంట కొనుగోలుపై నిర్లక్ష్యం వహిస్తోందని దాంతో కష్టపడి పండించిన ధాన్యం వర్షంలో తడిసి నేలమయమవుతోందని వాపోయారు. రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వాల వైఫల్యాలపై ఎక్కడికక్కడ ఎండగడుతామని హెచ్చరించారు. అమలు చేస్తున్న పథకాలు సైతం అందరికి అందడం లేదన్నారు. బిజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. అన్ని రంగాల్లో రాష్ట్రంలో సుపరిపాలన జరగాలంటే అది బిఆర్ఎస్‌తోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించి రాబోయే ఎన్నికల్లో పార్టీ ఎంపి అభ్యర్థి అయిన ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.పార్టీ గెలుపుకు కార్యకర్తలు సైతం కృషి చేయాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బందారి గంగాధర్, నాయకులు విట్టల్ కాంబ్లె,శంకర్,గణపతి రాథోడ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా బెల్ట్ షాపులను రద్దు చేయాలి



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) ఆధ్వర్యంలో నిర్మల్ ఎక్సైజ్ కార్యాలయంలో సిఐకి సోమవారం రోజున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మద్య పానం నిషేధించి బెల్టు షాపులను రద్దు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బెల్ట్ షాపులను రాష్ట్ర వ్యాప్తంగా వెంటనే మూసివేయాలని గతంలో ఉన్న బిఆర్ఎస్ బెల్ట్ షాపులకు పర్మిషన్లు ఇస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే బెల్టు షాపులను రద్దు చేస్తామని హామీ ఇచ్చింది గెలిచిన తర్వాత ఇప్పటి వరకు రద్దు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వం పేదల స్థితిగతులను ఆరోగ్య పరిస్థితులను పట్టించుకోవడంలేదని పేదల జీవితాలతో చెలగాటమాడుతున్నారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఒడబ్ల్యు జిల్లా నాయకులు గంగామణి, లక్ష్మి, సి.హెచ్ కవిత, తశ్రీన్, విజయలక్ష్మి, సునీత, మంజుల, రాధ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన చిన్న హనుమాన్ జయంతి

ప్రజాపక్షం/మల్యాల: జగిత్యాల జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆంజనేయస్వామి దేవస్థానంలో సోమవారం నుండి హనుమాన్ చిన్న జయంతి జయంతోత్సవములు ప్రారంభం అయ్యాయి. ఈనెల 22 నుండి 24 వరకు మూడు రోజుల పాటు జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి హనుమాన్ దీక్ష పరులు తరలివస్తారని ఇందు కోసం అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, హెల్త్ సెంటర్లు, చలువ పందిర్లలతో పాటు చలి వేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు మల్యాల సీఐ నీలం రవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆలయ ఈవో చంద్రశేఖర్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మీన్ భాషా ఆదేశాల మేరకు పార్కింగ్ స్థలాల నుండి భక్తులకు ఉచిత బస్సులు 2 దేవస్థానం వరకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.



## వరి కొనుగోలు కేంద్రాల తనిఖీ



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి: నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. సోమవారం సారంగపూర్, బుగ్గారం మండలాల్లో యశ్వంత్ రావుపేట బట్టపల్లి పోతారం గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసిన వరి పంటను నాణ్యత గల వరిని కొనుగోలు చేయాలని కేంద్రం ఇంచార్జీలను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్నా రిజిష్టర్‌లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆయన వెంట ఫుడ్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ



ప్రజాపక్షం/దండేపల్లి : దండేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మంచిర్యాల, చెన్నూర్ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేంసాగర్ రావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీలు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ పోరాట పటిమ, వీరత్వం గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం శ్రీనివాస్, జడ్‌పిటిసి సభ్యురాలు గడ్డం నాగరాణి త్రిమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, స్థానిక ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాహసీల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/ పెంచికల్ పేట్ : మండల కేంద్రం లోని తాహసీల్దార్ కార్యాలయం లో వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలి వేంద్రం కేంద్రాన్ని సోమవారం తాహసీల్దార్ వెంకటేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తున్న ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని, ఎండ నుంచి వారు దాహార్తి తీర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## జీవన్‌రెడ్డి నామినేషన్‌కు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/మెట్ పల్లి: నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి సోమవారం నామినేషన్ నిజామాబాద్ కలెక్టరేట్లో దాఖలు చేస్తున్న సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కృష్ణా రావు, అధ్వర్యంలో మెట్ పల్లి పట్టణం మండలం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పిడుగు తిరుపతి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ షాకీర్ సిద్దిక్, కోమి రెడ్డి లింగా రెడ్డి, బెజ్జరపు శ్రీనివాస్, అబ్దుల్ హాఫీజ్, షేక్ మమ్మద్, షకిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/ముత్తారం** : ముత్తారం మండల కేంద్రానికి చెందిన సముద్రాల కోమలత గత పది రోజుల క్రితం గుండె సంబంధిత వ్యాధితో మరణించగా మృతురాలి భర్త రాజ్ కుమార్ తో 2005 సంవత్సరంలో 10వ తరగతి కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు దేవేందర్ రెడ్డి, వెంకటేష్, కమలాకర్, అనిత రెడ్డి, రజిత రెడ్డి, అల్లం దేవేందర్ తోపాటు తదితరులు రాజ్ కుమార్ కి 12,500 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఎంపి ఎన్నికల బరిలో ముత్తారం మండల వాసి



**ప్రజాపక్షం/ముత్తారం** : పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో స్వాతంత్ర అభ్యర్థిగా ముత్తారం మండల వాసి అయిన గద్దం మారుతి నామినేషన్ వేసి ఎన్నికల బరిలో నిలిచారు. సోమవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కి గద్దం మారతి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన ఎంపీ అభ్యర్థి మారుతి మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎంపీఎన్నికల్లో తమకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

## ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన

**ప్రజాపక్షం/ముత్తారం** : ముత్తారం మండలం ఓడేడ్ గ్రామాలలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఓటు హక్కు ప్రాముఖ్యత మౌలిక సదుపాయాల కల్పన, పరిసరాల పరిశుభ్రత భేటీ బచావో భేటీ పడావో ల పైన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓడేడ్ గ్రామంలో కళాకారులు ఆట పాట ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ జనగామ రాజనర్సు, ఇదనూరి పద్మ, బుర్ర శంకర్ గౌడ్, కొండ్రా వెంకన్న గౌడ్, సలెంద్ర రాజన్న, చిన్నరమ, దికొండ శ్రావణ్, కన్నూరి రేణుక తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

డిఆర్‌డిఓ రవీందర్ రాథోడ్



**ప్రజాపక్షం /ముత్తారం** : ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని డి ఆర్ డి ఓ రవీందర్ రాథోడ్ డిపిఎం రవి,ఏపీఎం పద్మ, నిర్వాహకులకు సూచించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చు పేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డి ఆర్ డి ఓ రవీందర్ రాథోడ్, డిపిఎం రవి, ఏపీఎం పద్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం తూకం అయిన వెంటనే లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు. మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా తక్షణమే దించుకొని ట్రక్ షీట్ ఇచ్చేలా నిరంతరం పర్యవేక్షిస్తూ మిల్లు వారీగా రోజు వారి లోడింగ్, అన్ లోడింగ్ నివేదిక అందజేయాల్సిందిగా ఐకెపి అధికారులకు ఆదేశించారు. ధాన్యం సేకరణలో మరింత వేగం పెంచాలని కేంద్రం నిర్వాహకులకు, అధికారులకు సూచించారు. ఎక్కడైనా మిల్లర్లు ధాన్యం దించుకోవడంలో అలసత్వం వహిస్తే నోటీసులు జారీ చేయాలన్నారు. డిపియం రవి,ఐకెపి ఎపి ఎం పద్మ, ఐకెపి సిబ్బంది తిరుపతి, గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఉన్నారు.

## లంబాడీలను ఎస్టి హోదా నుంచి రద్దు చేయాలి

ఆదివాసీ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్



**ప్రజాపక్షం/ ఇచ్చోడ** : చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ హోదా నుంచి తొలగించాలని ఆదివాసీ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేశ్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఇచ్చోడలోని ఆదివాసీ నగర్‌లో తుడుం దెబ్బ సమావేశాన్ని నిర్వహించారు. ప్రధాన పార్టీలు ఆదివాసీలకే ఎంపీ అభ్యర్థులకు ప్రకటించడం పట్ల తుడుం దెబ్బ స్వాగతిస్తున్నదని, ఆదివాసీ సమస్యలపై రాజకీయ పార్టీలు వారి యొక్క మేనిఫెస్టోలో పొందుపర్చిన వారికి తుడుం దెబ్బ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. పోడు భూములకు పూర్తి స్థాయిలో హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. ఐటీడీఏ ద్వారా మెగా ఏజెన్సీ డిఎస్సీ ప్రకటించాలని, ఆదివాసీ గూడాల్లో విద్య, వైద్యం, తాగు నీరు, మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ నాయకులు పుర్క బాపురావ్, శ్యామ్‌రావ్, సోయం రాందాస్, నైతం రమేశ్ గేడం భారత్, కోట్నాక్ బారిక్‌రావ్, కాత్లే పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి** : జిల్లాలోని ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాలుగో సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం నాలుగవ రోజులో భాగంగా రైతులకు భూసార పరీక్ష పై అవగాహన కల్పిస్తూ మట్టి నమూనా ఎక్కడ ఎలా ఎప్పుడు తీసుకోవాలి. వాటి యొక్క ఫలితాలు భూమి ఆరోగ్య కార్డులు ఎలా ఇస్తారో రైతులకు వివరించారు. తరువాత అంగన్వాడీలో చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు చిరుధాన్యాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ దేశ ప్రజల్లో ఎక్కువమంది బాధపడుతున్న రక్తహీనత పిల్లల్లో ఎదుగుదల లోపం మధుమేహం ఊబకాయం వంటి రుగ్మతలకు వరి గోధుమ ఆహార పదార్థాలు మూల కారణం వరి గోధుమల నుంచి జొన్నలు కొర్రలు వంటి చిరుధాన్యాల వైపు దృష్టి మళ్లిస్తే అనేక విధాలుగా మేలు జరుగుతుంది అని తెలియజేశారు. ఇందులో భాగంగా చిరుధాన్యాలతో వివిధ రకాల వంటకాలు చేసి వాళ్లకు చిరుధాన్యాల యొక్క పోషక గుణాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా॥ టి.అరుణ్ బాబు, శ్రీమతి కె.భవ్య శ్రీ, విద్యార్థులు మరియు రైతులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పోస్టర్లు విడుదల

సమాచారం ఇచ్చినవారికి నగదు బహుమతి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : సోమవారం రోజున రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐజి మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఇతర అధికారులతో కలిసి ప్రజలు. మావోయిస్టులకు సహకరించొద్దంటూ మావోయిస్టుల వివరాలతో పోస్టర్లు కరపత్రాలను విడుదల చేశారు. పోస్టర్లో ఉన్నవారి గురించి తెలిస్తే.. తెలంగాణ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫోన్ నెంబర్లు : సిపి రామగుండం 08728 271333, డిసిపి పెద్దపల్లి 8712656502, డిసిపి మంచిర్యాల 8712 656503, NIB 8712656596, నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల గురించి సమాచారం తెలియజేసిన వారికి పోస్టర్లలో ఉన్న విధంగా నగదు బహుమతి అందిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అజ్ఞాతంలో ఉన్నటువంటి మావోయిస్టు సోదరులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదు అందరి మధ్య ప్రజా జీవనంలోకి వచ్చి ప్రజా సమస్యల పై చట్టబద్ధంగా పోరాడాలని ప్రజలచే ఎన్నుకోబడి చట్టసభల్లోకి ఎన్నికై పోలీసుల గౌరవ వందనం పొందాలి అన్నారు.

## కొనుగోలు కేంద్రాల తనిఖీ

**ప్రజాపక్షం/చిగురుమామిడి** : చిగురుమామిడి మండలంలోని టిసెర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొమ్మనపల్లి, చిగురుమామిడి కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి శ్రీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా రైతులు నాణ్యమైన వరి ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర రూ.2203 ధర పొందాలని కోరారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు రికార్డులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిందిగా సెంటర్ నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో డిపిఎం సిహెచ్ ప్రవీణ్, ఏపిఎంలు మారపల్లి రాజేష్, మట్టెల సంపత్, సిసిలు వెంకటమల్లు, సత్యనారాయణ, కమిటీ సభ్యులు, వివోఏలు రజిత, నిర్మల, చైతన్యలు పాల్గొన్నారు.



## మీ ఓటే ప్రశ్నించే గొంతుగా కావాలి



**ప్రజాపక్షం/సుల్తానాబాద్** : హమ్ స్వచ్ఛంద సంస్థ, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో, నేను తప్పక ఓటు వేస్తాను, మీరు కూడ ఓటు వేయండి! కాని (డబ్బుకు ప్రలోభపడి కాదు) నా ఓటే నా ఆయుధం, అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను సుల్తానాబాద్ లోని శ్రీవాణి డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపల్ కమలాకర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించడం జరిగింది అని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ ఓటే ప్రశ్నించే గొంతుగా కావాలి అని,ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది అని దానిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీతి నిజాయితీగల నాయకుడిని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అన్నారు. అలాగే మే 13 రోజున ఓటు వేసి నిజాయితీగల నాయకుని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యాక్షులు కొండకింది వేణుగోపాల్ శర్మ, జిల్లా రమణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎంపి అభ్యర్థి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/రామగిరి** : రామగిరి మండలములోని కల్వచర్ల గ్రామములో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మరియుమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరులు దుద్దిళ్ల శ్రీను బాబు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు దుద్దిల్ల శ్రీను బాబు వంశీ కృష్ణకు ఘన స్వాగతం పలికి ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేసి, రాబోయే ఎంపి ఎన్నికల్లో గడ్డ వంశీ భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరులు దుద్దిల్ల శ్రీను బాబు నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు రొడ్డబాబుమాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య వనం రామచంద్రరావు, ఎల్ల రామ్మూర్తి,ముత్యాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జన జాతరకు బయలుదేరిన నాయకులు



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్** : అదిలాబాద్ జనజాతరకు సీఎం రేవంత్ రెడ్డి సభకు బయలుదేరిన నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లూరు మల్లారెడ్డి,జెడ్పిటిసి ల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షులు సారంగాపూర్ జెడ్పిటిసి పత్తిరెడ్డి,రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణక్క నామినేషన్ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్,లేబర్ యూనియన్ అధ్యక్షులు గల్ఫ్ టీపీసిసి ఎన్నార్ఐ జిల్లా కోఆర్డినేటర్ పరికిపండ్ల స్వదేశ్, నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంబది గంగాధర్,సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డి నేటర్ సాక్ పెల్లి సురేందర్,సారంగాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కాపు పోత రెడ్డి, బట్టు భోజన్న, కాంగ్రెస్ నాయకులు రేగుంట గంగాధర్, ముక్తార్, షఫీ, మాధవ్, గంగారెడ్డి, తదితరులు వెళ్లారు.

